

శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్     ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 09
సంచిక : 07

**నేపథ్యం:**
**ఒంటిదూలపు ఇల్లు**

ఫాల్గుణ పౌర్ణమి
మార్చి 3, 2026

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | **తృప్తి శాంతిని పొందటానికి చేయవలసిన మార్గాలు**<br>ఈ ప్రవచనంలో సుబ్బరామయ్య సార్ తృప్తి, శాంతి జీవితంలో పొందేందుకు చేయవలసిన పనులు చెప్తున్నారు. |

ఏక యేవ పరో భందు: విషమే సముప స్థితే
గురో: సకల ధర్మాత్మా తస్మై శ్రీ గురవే నమః

## విషయ సూచిక


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధ 4


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


| | |
|---|---|
| భక్తుల అనుభవాలు | 10 |
| శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 14 |
| సార్ సత్సంగం | 24 |
| మహాత్ముల వాక్యాలు | 29 |
| ఈ చూడబడేదంతా కలసి నేను | 29 |






శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి



సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్

## సంపాదకీయం

ఓం సాయిరాం

## ఒంటిదూలపు ఇల్లు


శ్రీ శ్రీ శ్రీ వెంకయ్య స్వామిని ఒక భక్తుడు "స్వామీ! నన్ను సాధన చేసుకుంటూ ఎచ్చట ఉండమంటారు?'' అన్నాడు. '**ఎక్కడైనా ఒక్క దూలపు ఇల్లు వేసుకొని ఉండవచ్చు**.' 'ఏ ఊరిలో ఉండమంటారు? ఏ ఆశ్రమంలో ఉండమంటారు?' అని మరలా మరలా ఎన్నిమార్లు అడిగినా గానీ శ్రీస్వామివారు మాత్రం "**ఒక్క దూలపు ఇల్లు వేసుకొని ఎక్కడైనా ఉండవచ్చు**" అని శెలవిచ్చారు. ఇల్లంటే శరీరం. దీనికి **ఒక్క దూలం ఆధారం అంటే ఒక్క దైవమే శరణ్యంగా సర్వస్యశరణాగతితో జీవించడం**. మానవులు ధనకనక వస్తువాహనాలే జీవిత ఆధారమని నమ్ముతారు. నిజానికి అవి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


అశాశ్వతములు. దైవమే ఆధారంగా జీవిస్తూ అదే గమ్యంగా భావిస్తూంటే ఎక్కడున్నా సాధనే - 'సబ్ కా మాలిక్ ఏక్ హై' అన్న సాయి వాక్యాన్ని శ్రీస్వామివారు ఇలా చెప్పారన్నమాట. సర్వశాస్త్రముల సారమును శ్రీస్వామివారి వలె మామూలు భాషలో చెప్పగల పండితులెచ్చట లభిస్తారు.

మాస్టర్ గారు హైదరాబాదులో ఉన్నప్పుడు వారి ఇంట్లోని పనిమనిషి సాయిబాబా పటం దగ్గర ఉన్న డబ్బుల్ని తీసుకుందాము అనుకుని చేయి చాచింది. పటంలో ఉన్న సాయిబాబా ఆ పని మనిషిని జాగ్రత్త అని బెదిరించారు. ఈ విషయము తెలిసిన మాస్టర్ గారు తర్వాత ఏనాడు బయటికి వెళ్తున్నప్పుడు ఇంటికి తాళం వెయ్యలేదు. ఎందుకు అంటే లోపల సాయిబాబా ఉన్నాడు అందువలన ఇంటికి తాళం వేయలేదు. అదీ మాస్టర్ గారి అచంచల విశ్వాసము.

విద్యానగర్ లో ఉన్నప్పుడు ఎంతోమంది విద్యార్థులకు అవసరమైన సహాయం చేశారు. కొంతమంది వచ్చి వాళ్ళకి డబ్బులు కావాలి అంటే ఆయన బ్యాంకు అకౌంట్లో ఎంతుంటే అంత డబ్బులు ఇచ్చేసేవారు. కారణం ప్రపంచంలో (ఈ ఊరిలో) ఎంతోమంది ఉంటే నా దగ్గరికి ఎందుకు వచ్చి అడగాలి? సాయిబాబా అనుమతి లేకుండా ఎవరు నా దగ్గరికి వచ్చి అడగరు. అందువలన ఎంత ఉంటే అంత ఇచ్చేసేవారు. హోమియోపతి డాక్టర్ గారు విద్యానగర్ లో ఉన్నప్పుడు ఆయన జీవనోపాధికి మాస్టారి గారితో పాటు కొంతమంది కలిసి ఆయనకు ప్రతినెలా కొంత డబ్బులు ఇచ్చేవారు. కొంతకాలానికి భరద్వాజ మాస్టర్ గారు తప్ప మిగిలినవారు








డబ్బులు ఇవ్వలేదు. అప్పుడు మాస్టర్ గారు తాను పొద్దున పూట తినే బ్రేక్ ఫాస్ట్ మానేసి ఆ డబ్బులతో హోమియోపతి డాక్టర్ గారిని పోషించారు.

శ్రీ శ్రీ శ్రీ వెంకయ్య స్వామి "పిలిస్తే పలుకుతారు" అని శ్రీ సుబ్బరామయ్య సార్ కి అనుభవమైన తర్వాత మాస్టర్ గారి సాంగత్యంలో "ఈ జీవితంలోనే ముక్తిని పొందాలి" అనే లక్ష్యంతో ఎంత డబ్బులు ఉన్నాయో ఆ విషయాలు వారి అమ్మాయి సుమతికి చెప్పారు. తరువాత ఏనాడూ డబ్బులు గురించి ఆలోచించలేదు. ఆ దృఢ నిశ్చయంతో ముక్తిని పొందారు. అంతేగాకుండా తమకు వచ్చే పెన్షన్ ను మూడు భాగాలు (సార్, అమ్మగారు, వారి తనయులు శేషయ్య గారికి) చేసి ఇచ్చేవారు. తమ భాగంలో వారి భోజనానికి అవసరమైన (వెయ్యి రూపాయల కన్నా తక్కువ) డబ్బులు ఉంచుకొని మిగిలిన డబ్బులను మదర్ తెరిసా మొ|| ఆశ్రమాలకు ఇచ్చేసేవారు.


ఒకతనిని అప్పు ఇచ్చిన వాళ్ళు తరుముతుంటే వాళ్ళనుంచి తప్పించుకోవటానికి మాస్టర్ E K గారి వాళ్ళింటిలోకి వెళ్ళాడు. అప్పుడు మాస్టర్ E K గారు సత్సంగం చేస్తున్నారు. ఆ వచ్చినతను సత్సంగంలో ఉన్న ఒక భక్తుడి బంధువు. అతని వెనకాల తరుముతూ వచ్చిన అప్పు ఇచ్చిన వాళ్లను విషయం అడిగి మాస్టర్ E K గారు తమకు విశాఖపట్నంలో ఉన్న ఒక స్థలాన్ని అప్పు ఇచ్చిన వాళ్లకు ఇచ్చి ఆ పిల్లవాడిని అప్పుల భారం నుంచి రక్షించారు. ఇదంతా చూస్తున్న అమ్మగారు (మాస్టర్ E K గారి ధర్మపత్ని) ఏమీ అనలేదు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పై సన్నివేశాలన్ని "ఒంటి దులపు ఇల్లు వేసుకొని ఎక్కడ అయినా సాధన చేయవచ్చు", "ప్రతి చిన్న విషయానికి గురువుపై ఆధార పడటమే అసలైన సాధన", అన్న వాక్యాలకు ఆచరణ పూర్వక వ్యాఖ్యలు.

పై మహనీయుల ప్రవర్తన, జీవిత విధానము ఎంత మహత్తరముగా ఉన్నదో కదా! భగవంతుని మీద వీరికి గల అచంచల విశ్వాసము ఎంతదో !

నేను సద్గురు సుబ్బరామయ్య గారి దగ్గర ఎన్నో అనుభవాలు పొందాను. నేను కూడా అలానే ఉందామని ఒక ప్రయత్నం చేసాను.

1. ఇప్పటికిప్పుడు రిటైర్ అయ్యితే ఎంత డబ్బులు కావాలి? ఉన్న డబ్బు సరిపోతుందిలే అనుకుంటుండగా ఎప్పుడైనా ఏదైనా జబ్బు చేస్తే డబ్బులు ఎట్లా? ఆ డబ్బులు ఖర్చు అయితే ఇల్లు గడవటం ఎట్లా? అనే ఆలోచన వచ్చింది.
2. దాని తర్వాత  ఇలా చేస్తే ఇంట్లో వాళ్ళు ఏమంటారో, అడ్డం చెపుతారేమో అనే ఆలోచన!
3. సమాజంలో మన పరువు ప్రతిష్ట ఏమై పోతుందో అనే ఆలోచనలు!!

ఈ పై ఆలోచనలు వచ్చాక నా వల్ల కాదులే అని నేను ప్రతిరోజూ చేసే పనులలో నిమగ్నమై పోయాను. అదీ నా వైరాగ్య సంపత్తి. అప్పుడు భరద్వాజ మాస్టర్ చెప్పిన ఒక విషయం పిసరంత అర్ధమైనట్లు అనిపించింది. అదేమిటంటే శ్రీ సాయినాధ బోధామృతంలో **"నిజమైన శాస్త్రవిజ్ఞానంతో మనిషి వినమ్రుడు కావాలి. లక్ష్యానికి కావలసిన సద్గుణ,**

**సాధన సంపత్తి, తనలో అదిలేకపోవటం బాగా తెలియడం వలన తనలోని అహంకారము నిర్మూలనమై, పరిపూర్ణతనొందిన మహనీయులపట్ల భక్తిశ్రద్ధలు యినుమడించాలి**" అని చెపుతారు. వెనక్కు తిరిగి చూసుకుంటే పై చెప్పిన మహనీయుల ఆచరణ ఎలా వుంది, నా స్మశాన వైరాగ్యం ఎలా వుంది అని. కానీ నన్ను ఆలోచించేటట్లు చేసింది ఎవరు అంటే పై చెప్పిన మహనీయుల జీవిత చరిత్ర, వారి ప్రవర్తనలు మాత్రమే! మరి ఇప్పుడు నేనేమి చెయ్యాలి అనేది ఇలా అనిపించింది.

- ఈ మహనీయులు (సద్గురువు) నాకు ఇచ్చిన అనుభవాలను స్తుతించుకోవాలి. వారికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి. అన్నింటినీ సంకలనం చేసుకోవాలి.
- భరద్వాజ మాస్టర్ (సద్గురువు) కు నమస్కారం చేసుకొని ఆయన వ్రాసిన గ్రంధాలను అర్ధమయ్యి ఆచరించేటట్లు చెయ్యమని ప్రార్ధన చేసుకుని పారాయణ చెయ్యాలి.
- ప్రతిరోజూ పారాయణ, పూజ, సత్సంగము, భజన, ధ్యానములను నిర్దిష్ట (ఒకే సమయంలో) కాలములో చేసుకోవాలి (అన్నీ ఒకే సారి చేయడం కుదరక పోతే వీలైన సమయం కేటాయించుకోవాలి).
- రాగద్వేషపూర్వకమైన మాటలు రానివ్వక ధర్మము, కర్తవ్యము దైవముల గూర్చి మాత్రమే మాట్లాడుతూ యోచిస్తుంటే క్రమంగా ద్వంద్వాల అభ్యాసం తగ్గుతుంది. ఇలా వాక్కునే నియమించి,

మితభాషిత్వము, సత్యవాక్కు, భగవత్ స్మరణలనే వాగ్యజ్ఞము సలపడం ఎంతో శ్రేయస్కరం.

## భక్తుల అనుభవాలు

ఓం సాయిరాం

ఒక భక్తురాలు కి పెళ్లయిన చాలా సంవత్సరాలు అయినా పిల్లలు పుట్టలేదు. అత్తగారింట్లో ఏమాత్రం ప్రేమ అభిమానం లేకుండా పోయింది. వాళ్ళ మామగారు పనిమనిషికిచ్చే గౌరవం కూడా ఇవ్వకుండా ఉండటంతో మనసు బాధపడుతూ ఉండేది. కొంత కాలం తర్వాత వాళ్ళ మామ గారికి మెదడులో రక్తస్రావం జరిగి ఆపరేషన్ అయ్యి మంచం మీదే ఉండాల్సి వచ్చింది. ఈ భక్తురాలు ఇతని భర్త ఆయన్ని చూసుకోవాల్సి వచ్చి ఆర్థికంగా భౌతికంగా ఎంతో నష్టం వస్తోంది, ఇబ్బంది కలుగుతుంది అని వాపోతూ సుబ్బరామయ్య సార్ గారికి ఎప్పుడూ చెప్పుకుంటూ ఉండేది. మనసులో వాళ్ళ మామ గారికి ఆపరేషన్ జరిగిన రెండు నెలల తర్వాత ఒకరోజు స్వప్నంలో సుబ్బరామయ్య సార్ గారు కనబడి "నీ కర్మనంత వడ్డీ, చక్ర వడ్డీ అన్నీ కలిపి ఈ జన్మలో తీసేసి మరుజన్మలో నీకు సత్సంతానం ఇద్దామని చూస్తున్నాను కానీ నువ్వేమో మీ మామగారిని తిడుతూ ఆయనకున్న మహా కర్మ నుంచి నువ్వు కర్మను తెచ్చుకుంటున్నావు" అని చెప్పారు. అదేమి చిత్రమో (సద్గురు కృప) ఆ తరువాత రోజు నుండి భక్తురాలికి వాళ్ళ


మామగారు చిన్న పిల్లాడిలా కనపడుతున్నాడు. ఆయనకు చేసే సేవ ఇప్పుడు ఇబ్బందిగా లేదు. సార్ చెప్పారని ఎన్ని ఇబ్బందులైనా ఈ జన్మలోనే ఉన్న చెడ్డ కర్మనంతా తీర్చేసుకుందామనుకున్నారు ఆ భక్తురాలు, అతని భర్త. ఒక్క స్వప్న దర్శనంతో సార్ ఎంత మార్పు , పరిణితిని తీసుకువచ్చారో తెలుస్తోంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఓం గురుభ్యోనమః

# శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

OM

గొలగమూడి

29-08-2005

పూజ గురుబంధువులైన శ్రీమతి లక్ష్మక్క గారికి, చిరంజీవి సాయికి శ్రీ స్వామివారి కృప సదా ఉండాలని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం. శ్రీ సాయినాధుడు సునాముఖి అనే ఆకు కషాయం త్రాగడం, మిరియాలు నూరి కండ్ల లో పెట్టుకోవడం మనకు తెలిసిందే. ఇవిగాక ఇంకెన్ని చేశారో మనకు తెలియదు. శ్రీ వెంకయ్యస్వామి వారు తెల్ల గడ్డలు కాల్చి కాని, ఉడకబెట్టి కానీ తినేవారు. కరివేపాకు పొడి ధనియాల పొడి తినేవారు. అంత గొప్ప సిద్ధపురుషులే శరీరాన్ని జాగ్రత్తగా వాడుకుంటున్నారు. ఇక మనం ఎంత జాగ్రత్తగా చూసుకోవాలి? నా అనుభవం ఏమిటంటే నా శరీరం బాగా బలహీనమైతే కళ్ళ నీళ్లు వస్తాయి. నాకు భయంగాను, ఆందోళనగాను ఉంటుంది. ఈ లక్షణాలు నాలో కనిపించగానే, మా వాళ్ళు చాలా హుషారుగా ఆహారం పెంచే విధంగా పక్కనుంటుంది. చక్కని మజ్జిగ, పాలు బలవంతంగా తినిపిస్తుంది. ద్రాక్ష నెల్లూరు నుండి తెప్పించి తినకుంటే బలవంతంగా తినిపిస్తుంది. శరీరం కొంచెం బలం పుంజుకుంటే కన్నీళ్లు కారడం, భయము ఆందోళన ఉండే లక్షణాలు పోతాయి. కనుక ఈ శరీరం చాలా తుచ్ఛమైనది. మాంసం, ఎముకలు ఇంతే కదా! అని లక్ష చెప్పినా

మనం సాధన చేసి తరించే నావ అదే. కనుక శరీరాన్ని చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. అతివృష్టి, అనావృష్టి పనికిరాదు. రజస్థతమోగుణాలు ఆహారం వల్ల రావు, మనసు వలెననే వస్తాయి. కాళహస్తి స్వామి పచ్చి మాంసం తినేవాడు. క్రీస్తు కానీ, మహమ్మద్ కానీ చేప మాంసం తినలేదా? వారు తమోగుణము చేత బ్రష్టులయ్యారా? మనం తినే సాత్విక ఆహారమే తగినంత తినాలి. అది తినకుండా ఉంటే మీరు సాయికి ఏమి సహాయం చేయగలుగుతారు?

పె. సు.

**-------------------------శ్రీ సద్గురు దేవా శరణం శరణం --------------------**

OM

గొలగమూడి

05-01-2006

Dear Sai!


శ్రీ శివనేశన్ స్వామి వారి జీవిత చరిత్ర చదివావా? నేను రెండో సారి చదివాను. నీ జీవితంలానే ఉంది, వారి జీవితం. అయితే వారికి అన్నానికి లేక సుమారు పది చోట్లైనా పనిచేస్తారు. అంతలోనే ఆ పని పోవడం. మరలా మంచి నీళ్లు త్రాగి ఆకలి పొట్ట నింపుకోవడం చేసేవారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని కష్టాలు వచ్చినా భగవంతుని స్మరణ మానరు. ఋణానుబంధం కొద్ది అన్నిచోట్లకు దైవ సోదితుడై పోతాడు. కానీ ఎంత ప్రమాదం వచ్చినా సత్య, ధర్మ మార్గాన్ని మాత్రం వదలలేదు. అన్ని చోట్లకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పోవడం, అక్కడక్కడ ఆశ్రయం దొరకడం, అంతలోనే పోవడం. ఋణానుబంధాలన్నీ బాగా తీరగానే శ్రీ సాయినాధుడు షిరిడి రమ్మని స్వప్నాదేశం ఇస్తాడు. షిరిడి ఎక్కడో తెలియక పోలేదు. తిరిగి కొన్నాళ్ళకు మరలా స్వప్న ఆదేశం ఇచ్చి పిలిచారు. ఆ ప్రదేశము ఎక్కడో తెలియని వారికి, బాబానే అన్ని ఏర్పాటు చేసి తన దరికి చేర్చుకుంటారు. కానీ షిరిడీలో మొదట వారు పడ్డ కష్టాలకు అంతే లేదు! షిరిడి వదిలి వెళ్ళిపోవాలని కొంత దూరం వెళ్లినా తనను సాయి వెళ్ళనివ్వరు. తిరిగి షిరిడి వచ్చాక ఎవరైతే తనను క్రోధంతో వేదించారో, వారి మనసు మార్చి చావడి తాళాలిచ్చి, దానిని మెయింటైన్ చేయమన్నారు. బాబాకు నివేదించిన ఆహారం, రెండు పూటలా పంపేటట్లు చేశారు. నెలకు 15 రూపాయలు జీతం ఇస్తారు. ఇక అక్కడ నుండి కనక వర్షం కురుస్తుంది. ఏనాడు క్షుద్బాధకు గురి కాలేదు.

పె. సు.

**——————————శ్రీ సద్గురు దేవా శరణం శరణం ——————————**

OM

గొలగమూడి

24/2005

పూజ గురుబంధువులైన శ్రీ రామ శాస్త్రి గారికి, లక్ష్మక్క గారికి నమస్కారములు. హలో సాయి! ఎలా ఉన్నావు? నాకేమీ తోచడం లేదు, తిని నిద్రపోవడమే! అని వ్రాశావు. ఈ టైంలో అదే మంచిదేమో? శ్రీ స్వామి

వారు ఆ పని చేయిస్తున్నారు. ఇంతకు ముందు అమ్మ, “దివ్య సన్నిధి” అనే హెడ్డింగ్ క్రింద ఈ క్రింది లీలలు వ్రాశారు. గుర్తు తెచ్చుకొని మరికొన్ని వ్రాయండి. ఇంటి దగ్గర గొలగమూడి వస్తానని చెప్పగానే ఆరోగ్యం ప్రసాదించిన తన దాసులను బ్రోచిన సన్నివేశములు కూడా వ్రాయండి. దీని ద్వారా మన మనసును ఆ సద్గురుమూర్తి పరం చేయగలుగుతావు. ఇంతకుముందు వ్రాసినవి:

1. గుద్దేటి ఆంజనేయులు
2. ఒంగోలు ఇస్లాంపేట పద్మ
3. కోట గుడ్డలు కొండయ్య అన్నం తినడం
4. హైదరాబాద్ కృష్ణమూర్తి ప్రదక్షిణ చేయడం, నడుము నొప్పి పోవడం ప్రస్తుతం కాళ్లు ఈడ్చుకుంటూ నడవడం.
5. చెముడు గుంట అద్దయ్యను ఒక రాత్రిలో కర్ర లేకుండా నడువు చూడాలని స్వప్న దర్శనంతో నడపడం
6. హైదరాబాద్ సి.హెచ్. లక్ష్మీనారాయణ గారిని ఉద్యోగంలో చేర్చుకోవడం, క్రమంగా కేసు కొట్టివేయడం, మరల అరెస్టు చేయడం, పోలీస్ ఆఫీసర్ రాత్రికి ఇంటికి వచ్చి వారిని విడిపించడం.
7. అమలాపురం తల్లికి ప్రాణమిక్ష
8. శ్రీరామయ్య పక్షవాతం పోవడం

9. ఉచ్చూరి పాలెం పోస్ట్ మాస్టర్ శివరామయ్యకు ఉప్పు లేకుండా ఒక్క పూట తినమనడం, వ్యాధి పోవడం.
10. హైదరాబాద్ గణపతి ఉత్సవాలలో చేయి నరికి ఆరు నెలలు లేక ఒక సంవత్సరమునకు వేళ్ళు కదిలిస్తాయంటే గొలగమూడి వచ్చిన నాలుగోనాటి నుండి క్రికెట్ ఆడడం.
11. పెసల సుబ్బరామయ్య ఆయసం తగ్గించి గొలగమూడి లో ఉంచడం
12. ఇంతకుముందు చావాలనుకున్న నన్ను 15 రోజులు తినడానికి మందు తినకుండా, నా ప్రార్ధన లేకుండా ఆయసం తగ్గించడం.
13. శ్రీహరికోట మాధవరావు గారి భార్యకు మీ సన్నిధికి వస్తానంటే సాయంకాలమునకు బ్లీడింగ్ మాయమవడం
14. కుడుముల జయమ్మ కు కుమారునికి కండ్ల గుడ్డిలో జనకారిపోతే తిరిగి రావడం
15. ఎరుకల పాలెం సిద్ధమ్మకు సంతానం ఇవ్వడం
16. విద్యానగర్ రవికుమార్ గారి స్వస్థత
17. భాషా పిచ్చి కుదర్చడం
18. బద్వేలు తెనాలి కోదండ రామయ్య ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా నయం చేయడం

19. ఈదురు ఉప్పల వెంకయ్య భార్య శేషమ్మకు కాళ్ళు చేతుల నొప్పి తగ్గడం
20. బత్తిన రమాదేవి మద్రాస్ చెయ్యి నొప్పి తగ్గడం
21. పోబోలు పిచ్చయ్య క్యాన్సర్ పోవడం
22. నట్టేటి లక్ష్మమ్మ మనబోలు వీరి భూత బాధ నివారణ
23. చెరుకూరు రాజమ్మ కడుపులో గడ్డ
24. భగవంతుల రఘురామయ్య భార్యకు బీపీకి నెప్రసాద్ అనే మందు స్వప్నంలో చూపించడం
25. శ్రీ రవికుమార్ గారు విద్యానగర్ మైండ్ స్ట్రక్ కావడం
26. కల్పాకం తమిళనాడు ప్రణీత్ కు ప్లేట్లెట్స్ లక్షల నుండి వేలకు పడిపోతే రక్షించడం
27. G. V.S. సాయి సుబ్రహ్మణ్యం దమ్మపేట వారి అనుభవాలు

పై అనుభవాలన్నీ వ్రాసి ఉన్నాయి. ఇవి కాక ఇంకా కొన్ని వారి దివ్య సన్నిధి మహిమ తెలిపే అనుభవాలు వెతికి వ్రాయండి. మీకు సత్కాలక్షేపము నాకు బుక్ ప్రింటింగ్ కు ఉపయోగముగా ఉంటుంది. మీ దగ్గర అవధూతలీల ఉందనుకుంటాను. మిగతా చిన్న పుస్తకాలన్నీ పంపుతున్నాను. దయచేసి చదివి కాలం సద్వినియోగం చేసుకో! శ్రీ స్వామివారు హైదరాబాద్ కు పంపితే మనం మాట వినకుండా ఇష్టాలకు లోనై ఆశ చావక గొలగమూడిలో సత్సంగం వింటే ఏమో వస్తుందని భ్రమిస్తూ శ్రీ స్వామివారి

మాట వినని పాపం మూట కట్టుకోవద్దు. నీ ఆరోగ్యం బాగైనంత వరకు డాక్టర్ మాట పాటించి తీరాలి. అలా వెనకుంటే ఏమి జరుగుతుందో అయిత నియతోపాఖ్యానం తెలుపుతుంది. శ్రీ స్వామివారి సన్నిధి గొప్పది కదా? అంటే అది కొంత లెవెల్ వరకే. మరికొందరికి దూరంగా ఉండి సాధన చేసుకోవడం మంచిది. ఏది ఎవరికి ఇవ్వాలో శ్రీ స్వామికే తెలుసు. నీవు ఇష్టా ఇష్టాలు వదిలి డాక్టర్ గారి సలహా పాటిస్తూఉండు. ఏ పుస్తకం చిక్కితే దాన్ని ఇంగ్లీషులోకి మార్చే ప్రయత్నం చేయి. ఏది నిజం?, మతం ఎందుకు?,  శ్రీ చీరాల స్వామి గారు, శ్రీ చివటం అమ్మ ఇలాంటి పుస్తకాలు ఇంగ్లీషులోకి మార్చే ప్రయత్నం చేయి. మనసు నిలిపేందుకు ఇది ఉత్తమ సాధనం అని నా కొద్దిపాటి బుర్రకు తోస్తుంది. ఏది ఏమైనా డాక్టర్ గారి సలహా ప్రకారం నడుచుకో. అమ్మ, నాన్న లను నువ్వు కష్టపెట్టరాదు. మాతృ రుణం, పితృ ఋణం తీర్చడం కష్టమన్నారు పెద్దలు. వాళ్ళ ఎడల ఎంతో పూజ్య భావం ఉండాలి. నేను ఇద్దరు బిడ్డల తండ్రినైనాక కూడా మా అమ్మగారు తిడుతుంటే నవ్వుకుంటూ వెళ్లేవాడిని. నా కుమార్తె నీకు ఇంకా మీ అమ్మను చూస్తే భయం ఏమిటి? అని ఎగతాళి చేసేది, సీరియస్ గానే! అయినా మనం చెలించకూడదు. ఒక్కరోజు తల్లి మన పీతి గుడ్డలు తన చేతులతో పిండిన దానికి సాటి వస్తుందా మనం వారికి పెట్టే పెట్టు? చేసే సేవ? బాగా లోతుగా ఆలోచించు. నేను నీకు చెప్పనక్కరలేదు.

మీ శ్రేయోభిలాషి

పెసల సుబ్బరామయ్య

ఈ రోజు పంపే పుస్తకాలలో మీకు పనికిరాని వానిని మీకు తెలిసిన చదివే వారికి ఇవ్వండి.

**-------------------------శ్రీ సద్గురు దేవా శరణం శరణం -------------------**

ఓం

శ్రీ మాస్టారి మంచి మాటలు

1. మనకు కనిపించని అదృశ్య శక్తి ఒకటి మన జీవిత సంఘటనను శాసిస్తుంది.
2. ఏ పని చేసినా మన భావమే ప్రధానము. ఉదాహరణకు తల్లి బిడ్డను చంపుకోవడం ఆముదమని ఎండ్రిన్ పోయడం, చంపాలని ఎంట్రీ పోస్తే వాడు బ్రతకడం.
3. విద్యానగర్లో వార్తాలాపము, మిలారేపా లాంటి చరిత్రలు చదువుతుంటే మేదురుపల్లి బాలకృష్ణారెడ్డి కుమారుడు చెప్పులు లేకుండా, తండ్రి అన్నం తినకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోవడం.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

## సార్ సత్సంగం

**మానవులందరికీ తృప్తి శాంతి ఆనందము, తృప్తి శాంతి ఆనందము కావాల! ఏమి చేస్తే వస్తుందయ్యా?**

సార్ :

వింటావ్! ఎపుడైనా వింటావులే! వినేది ఎట్లా అనేదానికి, మన వార్తాలాపంలో చెప్పినాడు. వినడం ఎట్లా, ఆయన చెప్పిన మాటను వినేది ఎట్లా? మొట్టమొదట సాత్వికత పెరగవలెను. బల్ల గుద్ది చెప్తాడు ఆయన. తమోగుణము, రజోగుణము సాత్విక గుణము ఈ మూడు గుణాల్లో ముందు సాత్విక గుణము పెంచుకోవాలా! ఎట్లా పెరగద్ది? ఆయనే చెప్పినాడు మహనీయుడు! మనకు ఒక పెద్ద గ్రంథము ఆధారం అన్నమాట! సాత్వికత పెరిగే దానికి మొట్టమొదట శాస్త్ర శ్రవణము! శాస్త్ర పఠనము! ప్రతిరోజు సత్సంగము ఏదో ఒక పుస్తకం చదువుకో! శాస్త్ర షట్కమ్ అక్కర్లేదన్నాడే? అక్కర్లేదంటే వాళ్ళందరి చేత ఎందుకు చదివించటమూ! సాయిబాబా అక్కర్లేదు అన్నాడు? మంచిదే! అక్కర్లేదు అంటే అంత మంది చేత చదివించినాడు కదా అయ్యా! దీక్షితులను వదిలిపెట్టినాడా? మీరందరూ పోయి సత్సంగం చేయండి రా ఆడ! అవన్నీ చెప్పించుకోండిరా! అని ఎందుకు మాట్లాడినాడు?

VG : మాస్టర్ గారు ఏమో సత్వ గుణానికి “తద్విద్ధి ప్రణిపాతేనా” శ్లోకం ఒకటే అని చెప్తారు సార్!

సార్ :

“తద్విద్ధి ప్రణిపాతేనా” అనేది కూడా ఉంది. దీంట్లోనే ఆయన సత్వగుణం చెప్పినటు వంటి గుణాలు ఎట్లా వస్తాయి అంటే శాస్త్ర శ్రవణము, అక్కడికి వెళ్లిన తర్వాత గురువు గమ్మున ఉంటాడా?

VG : మీరే చెప్పారు కదా సార్, గురువు చెప్పినట్టు చేయాలని!

సార్ : అదే! గురువేం చెప్పినాడు? ఈ పుస్తకం తీసుకొని ముందు చదవరా అంటాడు !

VG : అప్పుడు అవన్నీ వస్తాయి.

సార్ : అవన్నీ వస్తాయి.

SR : ఆహార శుద్ధి కూడా చెప్పారు కదా సార్ !

సార్ :

ఆ! శాస్త్ర శ్రవణము, శాస్త్ర పఠనము (చదవాలి వీడు), తరువాత ఆహార శుద్ధి, గురు సేవ, గురు సాన్నిధ్యం, సత్సంగము చంపేసినాడయ్యా! ఇవన్నీ పోతే పోతాయి, గురువు ఎక్కడున్నాడు అయ్యా నా మోహన! వెంకయ్య స్వామి పోయి సమాధిలో కూర్చుండనే! అంటే ఏ జీవికి సేవ చేసినా గురువుకే చెందుతుంది అనే భావన పెట్టుకో! యద్భావం తద్భవతి !

VG : అది కూడా రాశారా సార్?

సార్ :

రాయలా? గురువు అంటే ఎక్కడున్నారు? సాయిబాబాచరిత్రలో స్పష్టంగా చెప్పారు కదా!

VG : అన్ని జీవుల్లో ఉన్నాను అని చెప్పారు.

సార్ :

ఏ జీవిని ఆదరించినా, ఏ జీవిని తిరస్కరించినా అది నాకే చెందుతుంది అని చెప్పినాడు. భరద్వాజ మాస్టర్ చేసిన సాధన అంతా అదే! భరద్వాజ మాస్టర్ జీవితం అంతా సాధన చేసింది అదే. ఆయన (సాయిబాబా) మీద చెరగని విశ్వాసంతో హుండీ ఎత్తి పోసేసేవాడు, ఎత్తుకొని పోండి అయ్యా అని.

VG : అట్లా మనం ఎందుకు చేయలేకపోతున్నాం సార్?

సార్ : చేయలేము. ఆయన లాగా మనము వదిలి పెట్టుకున్నామా అన్నీ! అంతటి విశ్వాసం ఉందా మనకి?

VG : గుర్తుపెట్టుకోవటం ఎట్లా అనేది క్వశ్చన్ సార్?

సార్ :

వదిలిపెట్టుకోవటం ఎట్లా అని అంటే అంతటి విశ్వాసం కలగాలి హృదయంలో. నాకేం పడలేదు అనే విశ్వాసం కలిగితే కదా మనకు ఏం పర్లేదు అనే విశ్వాసం కలిగితే, ఇప్పుడు నేను చెప్పొచ్చు. నాకేం పనిలేదని ఏమి ఉద్యోగం వదిలేసి వుడ్ల! వద్దు అని అన్నా నా ముఖానికి క్రెడిట్ చేస్తూ ఉంటాడు, నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే తప్ప! నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ ఇచ్చినంత మటుకు వస్తూనే ఉంటుంది డబ్బు. అట్లాంటి మహత్తరమైన భాగ్యాన్ని కలిగించినాడు వెంకయ్య స్వామి. మనం పోగొట్టుకుంటే ఎక్కడికి పోదు. బ్యాంకులో ఉన్నట్టే దేవుడి పేరు మీద పోగొట్టుకుంటే! ఎవడో చీటర్ వచ్చినాడు, వెంకయ్య స్వామి దగ్గర, రాగి పాత్ర ఎత్తుకొని వెళ్ళినట్టు ఎత్తుకు పోతే పోయినాడు, అని మనస్సులో కలత లేకుండా ఉండాల! మనం ఏ జన్మలోనే బాకీ ఉన్నాము, ఇప్పుడు ఎత్తుకు పోయినాడు. అట్లా ఉంటే ఏమి ఉండదు.

VG : కొత్తవి తగిలించుకోకుండా ఉండటం!

సార్ :

కొత్తవి తగిలించుకోకుండా ఉండటం. కొత్తవి మనకు తగులుకోకుండా ఎట్లా ఉంటాయి? నా భార్య, నా భార్య, నా భార్య అని అనుకుంటునే ఉండలా. నిన్న ఆమె, ఒకరోజు ఊరికి వెళ్తే. దానికి అలవాటు పడలా!

VG : అనుకోవటమంటే మనము అప్పటిదాకా అనుభవిస్తున్న ఫెసిలిటీసు లేవు కాబట్టి అనుకున్నాము. అంతేగానీ లోపల కావాలని అనుకోవట్లేదు కదా!

సార్: కావాలని ఎందుకు ఉంటుంది? ఇంకా కావాలి అనుకుంటే ఇంక వేస్ట్! ఏమన్నా సత్సంగాలు చేసేది వేస్ట్. నేను మాత్రం, ఇన్ని పుస్తకాలు రాసి ప్రచురించడం వేస్టు. నాకు లోపల అది కూడా ఉంటే, నువ్వు చెప్పిందే ఖాయము. రెండు మాటలు హారతికి లేటుగా వచ్చినా! ఆమె ఉంటే ఇట్లా జరగదు. ముందుగనే వార్నింగ్ బెల్ కొడుతుంది - ఏం నువ్వు పోవా హారతికి అని. అది లేదు కాబట్టి రెండు మాట్లు లేట్ అయింది. ఒకతూరి కూర్చునే ఉన్నాను, నిద్రపోయాను కుర్చీలో. కూర్చునే ఉన్నాను - నిద్రపోయాను. ఎప్పుడో సగం ఆరతి అయిన తర్వాత మెలకువ వచ్చింది. కనుక కొత్త వాటిని తగిలించుకోకుండా ఉండటం. పాత వాటి సంగతి సాయిబాబాకు వదలటం. ఈ సత్సంగమంతా చేసిన తర్వాత ఆయన గురుసేవ అంటాడు - ఏ జీవికి సేవ చేసినా ఆయనకే చెందుతుంది. ఆయనకే చేస్తున్నాను అనే భావంతో చేయటం. గురువుకి చేస్తున్నాను సేవ అంటే సబ్బు పెట్టి రుద్దమని కాదు. సబ్బు పెట్టి రుద్దటమే సేవ? సబ్బు పెట్టి రుద్దటమే. దుర్గా స్వామి చేసేది కరెక్ట్‌గా, దుర్గ స్వామి చేసేది అంత సులభంగా చేయడు. మనసులో ఏది ఉండదు ఏదైనా ఉంటే ఈ విధంగా చెప్పలేరు ఆయన. ఆడ ఆమె మనసులో ఉండేది, ఇక్కడ

ఎలా చెప్తాడు ఆయన? వెంకటగిరి గోపాలు అక్కడ, ఈమె కూర్చున్నట్టు కూర్చున్నాడు. దుర్గా స్వామి వాళ్ళ దగ్గర కూర్చున్నాడో ఇంకా దూరంగా కూర్చున్నాడో నాకు తెలియదు. సాయిబులు వచ్చి నవ్వుకుంటూ తమాషాగా మాట్లాడుకుంటున్నారు. అప్పటిదాకా బాగా తిట్టి అక్కడ దూరంగా కూర్చోబెట్టినాడు వెంకటగిరి గోపాల్ ని. ఇక్కడ ముస్లింలందరూ జాస్తిగా ఉండి ఉన్నారు కాబట్టి ఆయన ఎంతో సరదాగా మాట్లాడుతున్నారు. వాళ్ల వల్ల ఏదన్నా కీడు వస్తుంది అని, నేను హిందువుని కాబట్టి ఇక్కడ పడేసింది అని, అనుకున్నాడు. ఈయన వెంటనే ఒరేయ్ నాకు ఎవరన్నా భయం లేదురో! అంటే ఎవరి మనసులో ఏది పాకుతున్నా కానీ, ఆయనకు తెలిసిపోతున్నది. అట్లా తెలిసేటటువంటి స్థితి ఎప్పుడు వస్తుంది అంటే, ఆయనకు ఈ అటాచ్మెంట్స్, ఈ గొడవలు లేవు. గురువుకు సేవ చేయమంటే ఆయన చేసినట్లు మనం చేయలేము.

ఒకరోజు మోహన్ దమ్మపేట మోహన్ ని నీ నడవలేను నువ్వు నన్ను ఎత్తుకొని అక్కడికి తీసుకువెళ్ళు అని చెప్పి చెప్పారు. మోహన్ ఎత్తుకొని తీసుకెళ్లిన తర్వాత, అక్కడ గుడ్డ తీసుకొని శుభ్రం చేసుకుంటున్నారు. అక్కడి నుంచి ఆయన నడిచి రాలేకున్నాడు. ఒకప్పుడు మోహన్ రాసి ఇచ్చినాడు- అప్పుడు ఒకసారి ఇల్ హెల్త్ అయ్యి అలా అయినాడు.

ఆయన చేస్తున్నాడు సేవా అంటే అంతా శ్రద్ధ, భక్తి మనకి

ఏడవదు. ఆయనకి అట్లాంటి అనుభవాలు ఇచ్చినాడు. అట్లాంటి అనుభవాలు కలిగిన తర్వాత, గురువుగారే నా ద్వారా చేస్తున్నాడు అనే భావన తీవ్రంగా కలిగి, ఆయన సేవ చేస్తున్నారు

VG : అట్లా చేయాలంటే మనసు నిర్మలంగా ఉండాలి కదా సార్

సార్ : చేయాలంటే కాదు, చేస్తే మనసు నిలుస్తుంది. మనస్సు నిలిస్తే చేయటం కాదు.

VG : చేయాలన్నా మనసు నిలవాలి కదా సార్

సార్ : ముందు మనసు నిలుపుకోవటం కాదు. ముందు చేయాలా, చేస్తూ మనసు నిలిపే ప్రయత్నం చేస్తుండాలా!

VG : అక్కడ చేసే దానికి ముందు, మనసు పోవట్లేదు సార్

సార్ : ఏమి? పోతున్నాము కదా మనము

VG : పొతే చేస్తాము కదా సార్

సార్ : చేస్తే మనస్సు పోకుండా చేయమే! చేస్తాము. నేను కూడా చేస్తుండలా మొన్నటి దాకా వెంకయ్య స్వామికి రుద్ది.

VG : మనస్సు పాటికి మనస్సు పోతుంటుంది.

సార్ : మనస్సు పోతుంటుంది, ఇక్కడ మాత్రం చేస్తుంటాము. రూపాయి రావలసిన చోట పైసా వస్తూంటుంది. పైసా వస్తే పర్వాల శిక్షలు వేస్తే! ఇంకేమౌతుంది?

VG : మైనస్ అయిపోద్ది!

సార్ : మన అకౌంట్ అంతా మైనస్ లు చేరిపోయి ఉంటాయి.

VG : మైనస్ ఆలోచనలు వస్తే మైనస్ లు అయిపోతాయి.

సార్ : అంతే! ప్లస్ ఆలోచనలు లేకుండానే, బుద్ధితో. అందుకనే వెంకయ్య స్వామికి చెప్పుకున్నా ఎన్నో మార్లు! భరద్వాజ మాస్టారు చెప్పిన అదొక్కటి మాత్రం ఫాలో అయినా! ఎప్పుడైనా భగవంతుడు ఇచ్చిన దాన్ని నువ్వుగా పోగొట్టుకోవద్దు. ఆయనే తీసేయాలి దాన్ని.

VG : ఎట్టా సార్, ఎగ్జాంపుల్ ?

సార్: ఎట్టా అంటే, ఇప్పుడు వెంకయ్య స్వామి దగ్గర ఉండలా, వెంకయ్య స్వామి దగ్గర నేను సేవ చేస్తూ ఉంటే నాకేమో వద్దు ఇక్కడ అని. ఏమయ్యా వద్దు అంటే అక్కడ ఉండేదంతా అధర్మపరులు. మనమొక్కరము ధర్మ మార్గంలో ఉంటే వీడు పుడింగిరా అంటుళ్ల! తన్న పోయినాడు అంట ఒక ఆయన. ఆమైన వచ్చి అటు పోయినారు అంట. ఇంకొక ఆయన ఎవడో ఎమ్మెల్యే వచ్చినాడు అంట, వాడికి నేను కర్పూర హారతి ఇవ్వలేదంట. నన్ను తందామనుకున్నాడు అంట. బయటికి రాని వాడి సంగతి చెప్తానన్నాడు అంట. ఈయన అడ్డం పడ్డాడంట ఆహా ఆహా ఆహా సుబ్బరామయ్యను కొట్టబాకు అని. వాడే పోయినాడు ముందు. అలాంటి వాళ్ల ముందర

ఎందుకు, లేనిపోని తలకాయ నొప్పి కదా! అట్లాంటి తలకాయ నొప్పి లేకుండా నన్ను తొలగించు స్వామి అని దండం పెడుతుండేది. అది అంచలంచెలుగా తొలగించేసాడు ఆయనే! దానికి నేనేమీ పడల! వాళ్లు చెప్పేదంతా, తప్పుడు సాక్ష్యాలు అని నాకు తెలుసు. తప్పుడు సాక్ష్యాలు అయినా మీరు విన్నారా? ప్రమాణం చేస్తారా? అని నేను అడగలేదు. సరే నేనే దర్గా స్వామిని లోపలికి తీసుకుపోయింది, నేనే అయితే ఇప్పుడు ఏమి?

నువ్వు పూజ చేయొద్దు అని అన్నారు.

**- సశేషం**

## మహాత్ముల వాక్యాలు

**అందరినీ దైవ స్వరూపులుగా భావించుకో. అదే జపము, అదే తపము, అదే ఆధ్యాత్మికము.** - శ్రీ సత్య సాయిబాబా

# ఈ చూడబడేదంతా కలసి నేను

శ్రీ భరద్వాజ మాస్టర్ వ్రాసిన ఏది నిజం? 6 వ అధ్యాయంలోనివి నిత్యమూ స్మరించాలి, ధ్యానించాల్సినవి.

ఆదిలో ఒకే చైతన్యం - కేవలం చైతన్యం - ఉన్నది. అది చైతన్యం గనుక, దానికి "ఎరుక" అన్నది ఒక పేరు; అంటే తన ఉనికిని సదా అనుభవిస్తూ, "నేను ఉన్నాను" అన్న స్ఫురణ కలిగి ఉంటుంది అని అర్థం.

అది చైతన్యం గనుక, ఊహాశక్తి కూడా కలిగి ఉంటుంది. ఊహాశక్తి అంటే, ఒకే చైతన్యం అనేక రూపాలు ధరించగల శక్తి అన్నమాట. మన మనస్సునే గమనించండి: **ఏదైనా ఒక సన్నివేశాన్ని ఊహించుకున్నప్పుడు ఆ సన్నివేశంలోని దేశకాలాలు, వ్యక్తులు, వాళ్ళ క్రియలు అన్నీ ఆ మనస్సే అవుతుంది. ఆ కల్పిత రూపాలను చూచి అనుభవించే శక్తి కూడా కలిగి ఉంటుంది. దీనిని 'క్రియాశక్తి', లేక 'కల్పనాశక్తి' అంటారు. ఈ శక్తి ఆది చైతన్యానికి లేకపోతే, దాని అంశమైన మనసుకు కూడా ఉండేదేగాదు.** అందుకే భగవంతునికి వేదంలో 'కవి' అనే పేరున్నది.

"కవిః కవిత్వాది విరూపం అస్పృజత్" అంటుంది ఋగ్వేదము. (10-31-3) "కవి (సృష్టికర్త) తన కవితాశక్తితో (ఇంత) సౌందర్యాన్ని అంతరిక్షంలో నిలిపాడు" అని భావం. 'ఇంత సౌందర్యాన్ని' అంటే, 'ఇంత రమ్యమైన సృష్టిని' అని అర్థం. అలాగే మరొక ఋషి, "య కవిః కావ్యాపురే

రూపం ద్యౌరివ పుష్యతీ” అన్నారు (ఋగ్వేదము-8-41-5). అర్థం: “అతడు - ఆ కవి - తన కవితాశక్తి చేత వివిధ రూపాలను స్వర్గమువలె పోషిస్తాడు” అని.

**మన మనస్సు ఒక సన్నివేశాన్ని ఊహించినపుడు ఆ మనస్సే అందులోని వస్తువుల రూపాలన్నిటినీ ఎలా ధరిస్తుందో, అలానే ఆది చైతన్యం ఈ సృష్టిలోని వస్తువులన్నింటి రూపమూ ధరించింది.** అందుకే ఉపనిషత్తులు చెబుతాయి - ఆదిలో బ్రహ్మ ఒక్కడే ఉన్నాడని; ఆయన తాను అనేకం కావాలని తలచాడని; అందువలన బహుధా అయ్యాడని. తైత్తిరీయోపనిషత్తు (యజుర్వేదములోనిది) ఇలా చెబుతుంది:

“సోకామయత| బహుశ్యాం ప్రజాయే ఏతి| సతపో తప్యత| స తపస్తప్త్వా! ఇదగ్ం సర్వమసృజత| యదిదం కించ! తత్సృష్ట్వా తదేవాను ప్రవిశత్| తదను ప్రవిశ్య సచ్చత్యచ్చ భవత్| నిరుక్తంచానిరుక్తం....... యదిదం కించ| సత్యత్య మిత్యా చక్షతే!”

అర్థం - “అతడు ఇట్లు కోరెను: ‘నేను అనేకమగుగాక! నన్ను నేనే ఉద్భవింపజేసికొందును గాక!’ అతడు (అట్లు) తపస్సు చేసెను; తపస్సుచేసి దీని (సృష్టి) నంతటినీ సృష్టించెను. దానిని సృష్టించుటతో అందు ప్రవేశించెను. ప్రవేశించి ‘సత్’ (‘సత్యము’, లేక ‘ఉన్నది’) మరియు నిర్వచించనలవికానిదియు........ మొదలుగా గలవన్నియూ అయినది సత్యము (ఆది చైతన్యము)”.

**మనం జైలులో పడ్డట్టు కలగన్నామునుకోండి. మన భౌతిక దేహం నిజంగా పరుపు మీద పడుకున్నా, కలలోని మనకు మాత్రం జైలులోని**

**కటికనేల, అందులోని బాధ మాత్రమే అనుభవమవుతూ, అప్పటికదే వాస్తవంగా తోస్తుంది చూడండి! తిరిగి మెలుకువ వస్తేగాని, ఆ స్వప్న జగత్తు నిజానికి లేనేలేదని తెల్లవారితేగాని తెలియదు. మన భౌతిక దేహము దాని అనుభవమయిన ఈ భౌతిక ప్రపంచము ఒకేసారి గోచరిస్తాయి. అంటే మనం భౌతిక దేహాన్ని అనుభవించే మానసిక స్థితిలో వుంటేనే భౌతిక ప్రపంచం మనకు అనుభవమూ, వాస్తవమూ అవుతుంది. మన మనస్సు స్వప్న దేహాన్ని ధరిస్తే స్వప్న జగత్తు మాత్రమే అనుభవమవుతుంది. మన స్వప్న దేహానికి స్వప్న జగత్తే భౌతికమూ వాస్తవమూ అవుతుంది. అలాగే ఈ జగత్తు దేవుని ఊహ, దేవుని ఊహలలోని దేహాలమే మనము. అటువంటి మనకు దేవుని ఊహారూపమైన ఈ ప్రపంచం వాస్తవమూ, భౌతికమూ అవుతుంది. మన అనుభవం స్వప్నానికి, నిద్రకూ, జాగ్రత్తకూ భిన్నమైన మరేస్థితినైనా పొందగలిగితే, దానిననుసరించి అటువంటి దేహాన్ని - ప్రపంచాన్ని అనుభవిస్తాము. ఎప్పుడైనా మన స్థితి, మన ప్రపంచం యొక్క స్థితి ఆ సమయంలోని మన చైతన్యస్థితిమీద ఆధారపడి ఉంటుంది. వీటినే లోకాలు అంటారు.**

అయితే మన మనస్సు ఊహారూపం ధరించినట్లే, భగవంతుని చైతన్యం గూడ సృష్టియనే ఊహారూపం ధరించింది గదా! **"ఈ జగత్తే భగవంతుడా?" అన్నది ప్రశ్న; "అదిగాక దైవం లేడా?" అన్నది ప్రశ్న.**

మన ఊహలోగాని, స్వప్నంలోగాని ఒక విశేషమున్నది. మన చైతన్యంలో కొంతభాగమే ఆ ఊహారూపం ధరించేది. ఒక భాగం మాత్రం ఊహారూపం ధరించక, ఆ ఊహలను ఊహిస్తూ, సినిమా చూచినట్లు వాటిని చూస్తూ, తాను మాత్రం ఆ చూడడమనే క్రియతప్ప మరేమీ చేయక అలానే ఉండిపోతుంది. అందుకే దానిని 'సాక్షి' అంటారు; దాని లక్షణం 'చూచుట', లేక గమనించుట; దానికి రూపం లేదు; అందుచేత దానిని 'జ్ఞాననేత్ర' మని, 'విరూపాక్ష' మనీ అంటారు. అలాగే భగవంతుడనే

మహాచైతన్యంలో కొంతభాగమే సృష్టిరూపం ధరించి, మరికొంత భాగం సాక్షిభూతంగా వుండి, దానినంతటినీ చూచి అనుభవిస్తూంటుంది. స్వప్నంలోగాని, ఊహలలోగాని ఏదైన తన్నులాటను ఊహిస్తే, ఆ సన్నివేశంలోని దేశ - కాల - వ్యక్తుల బాహ్య రూపాలు మాత్రమేగాక, వారి హృదయాలు, మనస్సులూ, వారి ఉద్రేకాలు, వారిలో ఒకరినొకరు చూచుకొనే శక్తి రూపాలు మన మనస్సే ధరిస్తుంది. (దీనిని బట్టే రచయితలు కావ్య రచన చేసేది గూడ) అలాగే భగవంతుని ఊహగా జనించిన ప్రపంచంలోని ఊహారూపాలమైన మనహృదయాలలోని ఆవేశాలను 'సాక్షిమాత్రం'గా గమనిస్తూండే మనలోని సాక్షిరూపంలో - అంటే మనద్వారా కూడ - దైవమే చూస్తూ, సృష్టిని అనుభవిస్తాడు. అంటే వాటిని ఆది చైతన్యమే అనుభవిస్తుంది. అందుకే భగవంతుణ్ణి "సాక్షి" అని, "సకలభూత హృదయాంతస్థితుడు" అని, "విరూపాక్షుడు" అనీ అంటారు. అందుకే వేదము, ఉపనిషత్తులు, భగవద్గీతలో - దైవంలోని ఒక భాగమే విశ్వమైందని, "పాద్యోస్య విశ్వాభూతాని" అని చెప్పారు. అంటే, "అతనిలో ఒకభాగం మాత్రమే విశ్వము, భూతములూ అయినది" అని అర్థం.

ఊహలోని దేశ కాలాతీతులు, ఆకాశము గూడ మన మనస్సే అయినట్లు, సృష్టిలోని దేశ కాలాలు, పంచభూతాలూ ఆది చైతన్యమే అయింది. "మాయా కల్పిత దేశకాల కల్పనా వైచిత్రచిత్రీ కృతం" అని దీనినే అన్నారు ఆదిశంకరులు.

స్వప్నంలో మనం చూచే వ్యక్తుల రూపాలలోను - వారిలోపల బయట - అంతటా మన చైతన్యమే ఎలా వుంటుందో, అలానే సృష్టి కర్తయొక్క కల్పనలమైన మనకు గూడ లోపల, బయట, అంతటా దైవమను ఆది చైతన్యమే వుంటుంది. దానినే వేదంలో "అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః" అంటే "లోపల, బయట, సర్వత్రా వ్యాపించి నారాయణుడే ఉన్నాడు" అన్నారు. ఆ వ్యాపించి ఉన్నదానినే 'విష్ణువు' అన్నారు."



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**